క్లుప్తంగా

అంగన్‌వాడీలకు డిజిటల్ స్కేల్స్ వితరణ

పెద్దతిప్పసముద్రం : మండలంలోని తుమ్మర కుంటకు చెందిన యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సంస్థ అంగన్‌వాడీలకు డిజిటల్ పరికరాలు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు బూర్లపల్లి సెక్టర్ పరిధిలోని 26 అంగన్‌వాడీలకు డిజిటల్ వేయింగ్ స్కేల్స్‌ను ఉచితంగా అందజేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పెద్దతిప్పసముద్రం : స్థానిక మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు శనివారం డాక్టర్ ఎండీ.యస్దానీ వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎంపీడీవో కేఎన్ బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

విద్యార్థులకు స్వర్ణాంధ్ర విజన్ పోటీలు

కేవీపల్లె : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి స్వర్ణాంధ్ర విజన్ - 2047 పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డిలు మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో గ్యారంపల్లె ఏపీ గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి కె. బాలాజి విజేతగా నిలిచినట్లు తెలిపారు. డిబేట్ (చర్చ) నందు ఇదే పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు జి. తులసిరామ్, భానుప్రకాష్ విజేతలుగా నిలిచినట్లు చెప్పారు. వక్తృత్వ పోటీలో కేవీపల్లె జెడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి ఎస్. ఆస్మా విజేతగా నిలచినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ విద్యార్థులు ఈ నెల 30న రాయచోటిలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

పెద్దతిప్పసముద్రం : పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ కేఎన్ బాలాజీ అన్నారు. మన ఇల్లు -మన గౌరవం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పలు పంచాయతీల్లోని లబ్ధిదారులతో మమేకమై అసంపూర్తిగా ఉన్న వాటిని తక్షణమే పూర్తి చేస్తే సకాలంలో బిల్లులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. తహసీల్దార్ శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ గృహాలు మంజూరై ఇంత వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టని వారు తక్షణమే పనులు ప్రారంభించాలని లేకుంటే రద్దు చేసి అర్హులైన వారికి ఇస్తామన్నారు.

నేడు గ్యారంపల్లె ఆపీఆర్ ఎస్‌లో జిల్లాస్థాయి పోటీలు

కేవీపల్లె : మండలంలోని గ్యారంపల్లె ఎ.పి. రెసిడెన్షియల్ కళాశాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో రెడ్డిబాషా తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 విభాగంలో హ్యాండ్ బాల్, త్రోబాల్, టెన్నికాయిట్, రబ్బీ పోటీలు ఉంటాయని తెలిపారు. జిల్లా కార్యదర్శి జయరామయ్య, ఫిజికల్ డైరెక్టర్ నరేంద్రబాబు, జిల్లాలోని వివిధ ఫిజికల్ డైరెక్టర్ల పర్యవేక్షణలో పోటీలు జరుగుతాయని తెలిపారు.

విద్యుత్ శాఖ ఏఈగా శంకర్‌రెడ్డి

కురబలకోట : విద్యుత్ శాఖ మండల ఏఈగా ఎస్.శంకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇతను పెద్దమండ్యంలో పనిచేశారు. ఇదివరలో ఇక్కడున్న ఏఈ వెంకటరత్నం ఏసీబీకి పట్టుబడ్డారు. ఆయన స్థానంలో రెగ్యులర్ ఏఈగా శంకర్ రెడ్డిని నియమించారు. ఇదివరలో కూడా ఆయన నాలుగేళ్లపాటు సబ్ ఇంజినీరుగా, ఇన్‌చార్జి ఏఈగా ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది. వివిధ విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందిస్తానని ఆయన తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్‌గా ఉదయ్‌కిరణ్‌రెడ్డి

తంబళ్లపల్లె : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్‌గా ఉదయ్‌కిరణ్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన బి.కొత్తకోట సబ్‌రిజిస్టర్‌లో పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

మల్బరీ సాగుపై రైతులకు అవగాహన

పెద్దతిప్పసముద్రం : మల్బరీ సాగు, ప్రభుత్వ రాయితీలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని మదనపల్లి ఏడీఎస్ రాంమోహన్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని పులికల్లు పంచాయతి చలిమామిడివారిపల్లిలో వేణుగోపాల్ రెడ్డి అనే రైతుకు మంజూరై పూర్తి చేసిన సిరికల్చర్ షెడ్డును ఏడీఎస్ పరిశీలించారు. ఆయన వెంట ఏఎస్‌వో శ్రీకాంత్, టెక్నికల్ అధికారి రమణ, వీఏఎస్‌లు బావాజాన్, రమేష్, వీఏఏ రఘులు ఉన్నారు.

104 వైద్యసేవలు

రామసముద్రం : మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామంలో శనివారం బొమ్మనచెరువు డాక్టర్ చరిత 104 వైద్యసేవలు నిర్వహించారు. శిబిరంలో రోగులను పరీక్షించి ఆరోగ్యం పట్ల సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి నెల గ్రామంలో 104 వైద్య సేవ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని రకాల రోగాలకు పరీక్షలు చేసి, ఉచితంగా మాత్రలు పంపిణీ చేశారు.

చంద్రబాబుకు సద్బుద్ధిని ప్రసాదించు స్వామీ..!

- రాజకీయ దుర్బుద్ధితో తిరుమల పవిత్రకు భంగం
- వందరోజుల్లో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు కలిగిన మేలు శూన్యం
- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే శ్రీవారి ప్రసాదం వివాదానికి ఆజ్యం
- చంద్రబాబును క్షమించి మంచి బుద్ధిని ప్రసాదించు స్వామి
- ప్రసన్న వెంకటరమణ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



మదనపల్లె : చంద్రబాబుకి మంచి బుద్ధిని ప్రసాదించాలని వెంకటరమణస్వామి దేవాలయం ఎదుట వైఎస్సార్ సీపీ శ్రేణులతో నిసార్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి తదితరులు

మదనపల్లె : తిరుమల ఆలయ పవిత్రత మంట కలిపే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త నిసార్‌అహ్మద్ మండిపడ్డారు. చంద్రబాబును క్షమించి మంచి బుద్ధిని ప్రసాదించు వెంకన్న స్వామీ అంటూ.. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి పట్టణంలోని దేవళంవీధి శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు వాడారంటూ అపవాదు వేశారని...సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. చంద్రబాబు వ్యాఖ్యలు కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. దేవుడిని అడ్డు పెట్టుకుని స్వార్థ రాజకీయాలు చేయడం, దుర్మార్గాలకు పాల్పడటం తగదన్నారు. వందరోజుల్లో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మేలు శూన్యమని, దాన్ని డైవర్ట్ చేసేందుకు లడ్డూ వివాదాన్ని తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు డిష్‌రామకృష్ణారెడ్డి, ఆర్.వి. శివారెడ్డి, మేస్త్రీశ్రీనివాసులు, రామిశెట్టిశివయ్య, సుగుణ, రేణుక, ఈశ్వర్‌నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు మయూరి రఘునాథరెడ్డి, నందకుమార్, మునిశేఖర్, సాయిశేఖర్, పోతబోలునాగరాజ, బావాజాన్, మహేష్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జుననాయుడు, నూర్‌మొహిద్దీన్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి : సీఎం చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మండల వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం ఉదయం కలికిరి గ్రామదేవత ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత ప్రసిద్ధిగాంచిన టీటీడీ ప్రతిష్ట దెబ్బతీసేలా సీఎం వ్యవహరించడం దారుణమన్నారు. కార్యక్రమంలో గుట్టపాళెం సర్పంచ్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, హరి, నందకుమార్, పద్మనాభయ్య, చంద్రశేఖర్, చెంగయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ట.సంద్రావారిపల్లి గ్రామం తొగటపల్లిలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలిసి మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సంఘీభావంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాజకీయ దుర్బుద్ధితో..

వాల్మీకిపురం : రాజకీయ దుర్బుద్ధితో తిరుమల పవిత్రకు భంగం కలిగించడం చంద్రబాబు నాయుడు నీచ రాజకీయాలకు హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు. శనివారం స్థానిక శ్రీ పట్టాభిరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను మంట కలుపుతూ పవిత్రమైన లడ్డూలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పైన, మజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తూ కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. కోట్ల మంది భక్తులు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తున్నారని, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో నీలభాస్కర్, శ్రీధర్‌రాయల్, కేశవ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, మహబూబ్‌బాషా, రాయుడు, ఆనంద, సురేష్ రెడ్డి, రాజాబాబు, చలపతి, మహేష్, రవి, మధనమోహన్ రెడ్డి, క్రిష్ణమూర్తి, నాగార్జున, రఘు, జయచంద్ర, సుధాకర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు

కలకడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ కలకడ శ్రీ కామాక్షి సమేత సిద్ధేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు కుళ్లు రాజకీయాల కోసం తిరుమల శ్రీవారి పేరును వాడుకోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, నాయకులు కుమార్‌రెడ్డి, శివారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నటరాజ్, అంజన్‌కుమార్, వెంకటేశ్వరనాయుడు, వెంకటరమణారెడ్డి, ఈశ్వరనాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ వివాదంపై ప్రాయశ్చిత్త పూజలు

రామసముద్రం : మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రంలోని లక్ష్మీజనార్దన స్వామి ఆలయం, ఆర్.నడింపల్లిలోని శ్రీకోదండరామ స్వామి ఆలయం, కాప్పల్లెలోని శ్రీలోకనాథేశ్వరస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మండల జెడ్పిటిసి సిహెచ్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుమల ఏడు కొండలస్వామి లడ్డుపై వివాదస్పద వ్యాఖ్యలు చేసి, రాజకీయం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి, నాయకులు భాస్కర్‌గౌడ్, కొండూరు కృష్ణారెడ్డి, కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, సుబ్బారెడ్డి, గెవన్న, దొడ్డిపల్లి ఆనంద, విశ్వనాథరెడ్డి, తిప్పరాజు, శ్రీనివాసులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు

కేవీపల్లె : తిరుమల లడ్డూ ప్రసాదంపై అసత్య ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు మండలంలోని గర్నిమిట్ట యల్లమ్మతల్లి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిరుమల పవిత్రతను మంట కలుపుతూ చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం ఇష్టాను సారం ఆరోపణలు చేయడం, వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డిపై నిందలు మోపడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకొండారెడ్డి, వేణుగోపాల్, నాగ, గౌస్, జగదీష్, అప్పిరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : స్థానిక కోటలోని శ్రీ వినాయకాంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. మండలప్రత్యేక అహ్వానితులు అప్పల్ల మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ మీద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేని పోని నిందలు వేయడం భావ్యం కాదన్నారు. ఈవిషయంలో అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవినాయక్, సర్పంచ్ నాగేంద్ర, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ అల్తాస్, నాయకులు హరినాయక్,శివ, రమణ, నరసింహులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే..

పెద్దమండ్యం : సీఎం చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం ఏమైనా మాట్లాడుతాడని ఎంపీపీ గుర్రం పూర్ణ చంద్రిక ఎద్దేవా చేశారు. మండలంలోని పాపేపల్లెలో కుషావతీ నది ఒడ్డున ఏకశిలగుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు బాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని వారు వేడుకొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్‌లు పీరాన్‌బి, కంటి విశ్వనాథరెడ్డి, జింకా విశ్వనాథ, ఎంపీటీసీ సభ్యులు మంచూరి జయరాం, బొడిమాని గీత, నాయకులు వై. కుమార్‌నాయుడు, కోసూరి రామక్రిష్ణ, కన్నపురెడ్డెప్పరెడ్డి, పాల్గొన్నారు.

కురబలకోటలో..

కురబలకోట : తిరుమల ఆలయ ప్రతిష్ఠ మంట కలిసేలా వ్యవహరించిన సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మండల వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం అంగళ్లు గ్రామం గౌనివారిపల్లి వద్ద ఉన్న శ్రీ తిరుమల దేవర వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సీఎం జగన్ పిలుపు మేరకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆదేశాలతో ఆపార్టీ మండల అధ్యక్షులు కొళ్ల వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్సీ ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ ఆర్కే కృష్ణారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు ముద్ర దామోదర్ రెడ్డి, కులదీప్ రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, బండపల్లె కృష్ణారెడ్డి,గోపాల్ రెడ్డి,చిన్నరెడ్డి, పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం : వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానికంగా ఉన్న పెద్ద ఆంజనేయ స్వామి ఆలయాన్ని శుద్ధి చేసి పూజలు నిర్వహించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అసత్య ప్రచారం చేసిన సీఎం చంద్రబాబుకు ఆ భగవంతుడే మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మహమూద్, ఎంపీటీసీ కార్యం చంద్ర, సర్పంచ్ సుబ్బిరెడ్డితో పాటు నాయకులు హరిప్రసాద్, మేకల చంద్ర, మెకానిక్ చంద్ర, దీపాల అప్పల్ల, శివారెడ్డి, పుజేల్,బాబు, దండు శీనా, నాయుడు, ఆనంద్‌రెడ్డి, నారాయణ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మంచి బుద్ధి ప్రసాదించాలి

పీలేరు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం స్థానిక కడప రోడ్డు మార్గంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తిరుమల పర్యటనకు రాకుండా లేనిపోని నిబంధనలతో అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డూపై అసత్య ప్రచారం చేస్తూ కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీయడం దారుణమన్నారు. సర్పంచ్ హబీబ్‌బాషా, నాయకులు నారే వెంకటరమణారెడ్డి, ఆనంద్, ఉదయ్, షాకీర్, వి.వి. రమేష్‌రెడ్డి, కాలేషా, రమణ, ఆబీద్, మల్లి, రియాజ్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె : సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు స్వామి అంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెంకన్నకు మొక్కుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సూచనలతో శనివారం తిరుమల పవిత్రమైన లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారాలు చేసిన కూటమి ప్రభుత్వ పాపానికి ప్రక్షాళన చేసుందుకు కోసువారిపల్లె శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, నాయకులు నారాయణరెడ్డి, కోటిరెడ్డి, రఘు, కె.ఆర్.మల్లిరెడ్డి, రామమూర్తి, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


కలికిరి ఎల్లమ్మ ఆలయంలో పూజలు


కేవీపల్లె : గర్నిమిట్ట ఆలయంలో..


కురబలకోట : గౌనివారిపల్లె వద్ద ఆలయంలో..


తంబళ్లపల్లె : కోసువారిపల్లె ఆలయంలో పూజలు


పెద్దతిప్పసముద్రంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


గుర్రంకొండ : శ్రీవినాయకాంజనేయస్వామి ఆలయంలో..


పీలేరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు


కలకడలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


రామసముద్రం : లోకనాథేశ్వరస్వామి ఆలయంలో పూజలు


పెద్దమండ్యం : పాపేపల్లె శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో..

విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి

మదనపల్లె సిటీ : విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్ డే నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీనియర్లు జూనియర్లను ఆహ్వానించడం మంచి సంప్రదాయమన్నారు. ఇది ఇలాగే కొనసాగించాలన్నారు. జూనియర్లు, సీనియర్లు అనే బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి చదువుకోవాలన్నారు. 2024-25 సంవత్సరానికి విద్యార్థినుల సంఘాన్ని ప్రకటించారు. చైర్మన్‌గా జె.వెన్నల సెక్రటరీగా జావేరియా, జాయింట్ సెక్రటరీగా సి.దామిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అలాగే స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సైంటిస్టు డాక్టర్ వి.రవికిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక పరిస్థితుల అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు ప్రణాళికబద్ధంగా చదవాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామమోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్,అధ్యాపకులు పాల్గొన్నారు.

అజెండాలోని అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

మదనపల్లె : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో అజెండాలోని 31 అంశాలకు సభ్యులందరూ ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభమైన వెంటనే మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి మాట్లాడుతూ...విజయవాడలో కొద్దిరోజుల క్రితం సంభవించిన వరదల్లో సామాన్యుల జీవితం అతలాకుతలమవడంతో పాటుగా, లక్షల మంది నిరాశ్రయులవడం, ఆస్తి నష్టం, ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రకృతి వైపరీత్యానికి 37 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. కౌన్సిల్ తరఫున విజయవాడ , మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. అనంతరం 22వవార్డు కౌన్సిలర్ ఎస్.కరీముల్లా మాట్లాడుతూ.. తన వార్డులో కృష్ణాలాడ్జి సమీపంలో డ్రైనేజీ మరమ్మతులకు సంబంధించి రెండుసార్లు కౌన్సిల్ సమావేశంలో పనులకు అంగీకారం తెలపడం జరిగిందదన్నారు. అయినా పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదన్నారు. 6వవార్డు కౌన్సిలర్ ప్రసాద్‌బాబు సమస్యలను తెలియజేశారు. అజెండాలోని అంశాలన్నింటికీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించారు. చైర్‌పర్సన్ మనూజారెడ్డి బెల్ మోగించి, సమావేశం ముగిసినట్లు తెలిపారు.

డిసెంబర్‌లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోండి

అవగాహన సభలో ఈఈ వెంకటదాస్

బి.కొత్తకోట : డిసెంబర్ నెలాఖరులోగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటేనే బిల్లులు చెల్లిస్తారని గృహనిర్మాణశాఖ మదనపల్లె ఈఈ వెంకటదాస్ స్పష్టం చేశారు. శనివారం బి.కొత్తకోట నగర పంచాయతీలోని కురవానికుంట, బద్దిపల్లె గుట్ట లేఔట్లలో మన ఇల్లు-మన గౌరవం పేరుతో లబ్ధిదారులతో సభలు నిర్వహించారు. ఈ సభల్లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంజూరైన గృహాలకు కేంద్రం ఇస్తున నిధులు డిసెంబర్ తర్వాత ఆగిపోతాయని అన్నారు. ఈలోగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించుకోవాలని కోరారు. ప్రత్యేకాధికారి, పీఆర్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, కమీషనర్ పల్లవి మాట్లాడుతూ లబ్ధిదారులకు నిర్మాణ ఇబ్బందులుంటే వాటిని పరిష్కరిస్తామని అన్నారు. కురవానికుంటలోనే ఇసుక డంపింగ్ ఏర్పాటు చేసి పంపిణీ చేస్తామని చెప్పారు. సిమెంట్ తరలింపు ఇబ్బందులు తీర్చేలా ఇక్కడే గొదాము ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఆలేఖ్య, సరోజ్, జియా, మౌలా, ఏపీఎం, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులతో అవగాహన

పీలేరు రూరల్ : హౌసింగ్ లబ్ధిదారులు ఇంటినిర్మాణాలు వేగవంతం చేయాలని స్పెషలాఫీసర్లు దయాకర్‌రెడ్డి, సూరిబాబు అన్నారు. శనివారం మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో భాగంగా స్థానిక కంకరఫ్యాక్టరీ లేఅవుట్, ఏపీఐఐసీ లేఅవుట్‌లలో లబ్ధిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోల్డింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులు డిసెంబర్ ఆఖరుకల్లా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసన్నకుమారి, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, హౌసింగ్ డీఈ గోపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చిన్నరెడ్డెప్ప, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

– సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లె : ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశగా ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరీ రివిజన్(ఎస్ఎస్ఆర్)-25 ప్రక్రియను మొదలు పెట్టిందని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ అన్నారు. శనివారం సబ్ కలెక్టరేట్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ-2025కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 164-మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి...ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులతో పాటు బోగస్‌కార్డుల ఏరివేత, మృతుల పేర్ల తొలగింపు, ఓటరుకార్డుకు ఆధార్ అనుసంధానం, కొత్త దరఖాస్తుల స్వీకరణ వంటి చర్యలు చేపట్టేందుకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించారన్నారు. అక్టోబర్ 18 వరకు బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారని, అక్టోబర్ 29న ఓటర్ల జాబితా ముసాయిదాను విడుదల చేస్తామన్నారు. అభ్యంతరాలుంటే డిసెంబర్ 24 వరకు స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం శ్రీనివాసులు, కాంగ్రెస్ రెడ్డిసాహెబ్, సీపీఐ మురళీ, టీడీపీ బాలుస్వామి, బీజేపీ భగవాన్, జనసేన జంగాలశివరాం, తహసీల్దార్‌లు ఖాజాబీ, నిర్మలాదేవి, ధనంజయులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నివాళి

వాల్మీకిపురం : మండలంలోని కూరపర్తికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు పులి రాజేశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి మృతురాలి స్వగృహానికి చేరుకొని నివాళులర్పించారు.

డపింగ్‌యార్డు ప్రారంభం

రామసముద్రం : మండలలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీలో శనివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ రెడ్డెప్పనాయుడు ఆధ్వర్యంలో డంపింగ్‌యార్డు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తామన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులతో అవగాహన సదస్సు

మదనపల్లె : ఇళ్ల నిర్మాణాలు చేపట్టి వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని డీపీఓ ధనలక్ష్మి తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బూచేపల్లె లేఅవుట్‌లో మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం 2025, మార్చి తర్వాత పీఎంఏవై 2.0 కార్యక్రమం అమలు చేయనున్న నేపథ్యంలో పీఎంఏవై 1.0 కింద ఇళ్లు తీసుకున్న లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదైన కారణంగా మళ్లీ కేటాయించే అవకాశం లేదన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ రంగరాజ్, హౌసింగ్ ఏఈ దీనదయాళ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.